AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
శుక్రవారం 30, మే 2025 | సంపుటి : 15 సంచిక : 211 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily







# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ





- పాక్‌తో యుద్ధం అర్థాంతరంగా ఎందుకు ఆపారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికి ఎందుకు తలొగ్గారు
- యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు.

వార్త 6లో

# బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు



- ముదిరి పాకాన పడ్డ కేసీఆర్ కుటుంబ రాజకీయాలు
- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకొని విమర్శలు
- కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లు మీరు
- కేసీఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కేసీఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామాబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత

వార్త 2లో



వివరాలు 2లో..

# ప్యాకేజీ లభిస్తే.... బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది
- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్



## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

2

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

- రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది
- ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా
- ఆపరేషన్ సింధూర్ ఆగిపోలేదు
- ర్యాలీలో మమతపై విరుచుకుపడ్డ మోడీ

2లో





2

## అధికారం కోసం రాజకీయ డ్రామాలు

కేసీఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం

## ప్రతికూల వాతావరణం

### ప్రధాని సిక్కిం పర్యటన రద్దు



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు– ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు– రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లో ప్రధాని పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## లేఖలు, లీకులు కాదు..వాస్తవాలు చెప్పండి

కవితకు ఎంపి చామల సూటి ప్రశ్న

2



2

## నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదు

మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి

# అధికారం కోసం రాజకీయ డ్రామాలు

### ఎందరో ఉద్యమకారులను మింగిన బీఆర్ఎస్

### అధికారం కోసం ఏమైనా చేసే కేసీఆర్ కుటుంబం

### ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత

### కేసీఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు. ఇదంతా కేవలం స్టంట్ రాజకీయమని అన్నారు. భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు. దీనితో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందని అటూ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీ-ఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. వీరి డ్రామాలు ఇక చాలించాలని, ప్రజలుకూడా వీరి రాజకీయాలు గమనించాలని అన్నారు.

# ప్యాకేజీ లభిస్తే...బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

### ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది

### లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది

### కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై-పోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు-బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు- అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

### మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే

### మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు

ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటు-ంది.

# బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు

### ముదిరి పాకాన పడ్డ కేసీఆర్ కుటుంబ రాజకీయాలు

### కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్

### తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్

### కొందరు నేతలు పనిగట్టుకొని విమర్శలు

### కేసీఆర్ మాత్రమే మా నాయకుడు

### ఆయనను నడిపించే మొగోళ్లా మీరు

### కేసీఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం

### కేసీఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు

### కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు

### నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు

### కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని

అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు-చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపించాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు.తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను.మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మావాళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించుకుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

# లేఖలు, లీకులు కాదు..వాస్తవాలు చెప్పండి

### కవితకు ఎంపి చామల సూటి ప్రశ్న

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ గురించి వాస్తవాలు చెప్పాలని అనుకుంటే లేఖలు, లీకులు కాదని.. అందుకు అవసరమైన ఆధారాలు కవిత బయటపెట్టాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలని అన్నారు. గురువారం ఢిల్లీలో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దెయ్యాలు ఎవరో కవిత బయటపెట్టాలని.. దర్యాప్తు కోరాలని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని తమ నేతలు మొదటి నుంచి చెబుతునే ఉన్నారని గుర్తుచేశారు. ఈరోజు కవిత వ్యాఖ్యలు దాన్ని నిజం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి కవిత అవసరం లేదని.. తమకు సమర్థమైన నాయకత్వం ఉందని.. తమ పార్టీలోకి కొత్త వాళ్లు అవసరం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

### రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది

### ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ

### ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా

### ఆపరేషన్ సింధూర్ ఆగిపోలేదు

### బెంగాల్ ర్యాలీలో మమతపై విరుచుకుపడ్డ మోడీ

**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్డాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జ్‌కి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ-ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా ప్రకటిస్తున్నాను.

# నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదు

### పదేళ్లలో కేసీఆర్ ముంచితే..పదినెలల్లో రేవంత్ ముంచాడు

### బిఆర్ఎస్ విలీనంపై తనకు తెలియదు

### కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు

### కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా


### మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ చామల

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**
చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూల్మిట్ట మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మా ప్రజా ప్రభుత్వం నిరంతరం పంపిణీ చేస్తుందని, త్వరలోనే ప్రజలకు ఇచ్చిన హామీలనన్నింటిని నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు పూర్మ ఆగం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, నాలుగు మండలాల కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కొమ్ము రవి, మహాదేవుని శ్రీనివాస్,దాసరి శ్రీకాంత్, మ్యాక మల్లేశం, కోల సాయిలు, నామినేటెడ్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**
తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఆవు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. రోజు మాదిరిగానే బుడిగ పిచ్చయ్య రైతు తనకు ఉన్న రెండు ఆవులను బావి వద్దకు తీసుకువెళ్లాడు. అందులో ఒక ఆవు మేతమేసుకుంటూ అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య బావి వద్ద ఉన్న ట్రాన్సారం తీగలు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు బుడిగి పిచ్చయ్య లబోదిబోమంటూ ఎద్చుకుంటూ, ఆవు ఖరీదు లక్ష రూపాయలు ఉంటదని ప్రభుత్వం స్పందించి నాకు తగిన సహాయం చేయాలని వేడుకున్నాడు.

# కాకతీయ టెక్స్టైల్ పార్కు అభివృద్ధి పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**
వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం ధరణికాంత్ డైరెక్టర్ ఆఫ్ టెక్స్టైల్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిలో భాగంగా సమీక్ష నిర్వహించారు.కాకతీయ టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల కూడా లేఅవుట్ అనుమతులు మౌలిక సౌకర్యాలు కల్పించుటకు జోనల్ మేనేజర్ ని ఆదేశించడమైనదని అనంతరం కూడా అనుమతులు అనంతరము రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించుటకు సంబంధిత తాసిల్దార్ జోనల్ మేనేజర్ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే ఎంపిటి జోనల్ మేనేజర్ స్వామి గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తాసిల్దార్ రాజ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగాఎంసిపిఐ రాష్ట్ర ప్రథమ మహాసభలు

ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం

బహిరంగ సభలు బ్రహ్మాండంగా విజయవంతమైనట్లు తెలంగాణ ఎంసిపిఐ రాష్ట్ర కమిటీ నూతన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన





ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ర చంద్రశేఖర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**
వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాలు పోగుల ఆగయ్య నగర్ లో ఈనెల 26 నుండి 28 వరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల డిమాండ్లపై వరంగల్ నగరంలో నిర్వహించిన రైతు ప్రదర్శన రైతు మీడియా సమావేశంలో మహాసభల తీర్మానాలను తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని చంద్రశేఖర్ ప్రకటించారు . రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్ కార్యదర్శివర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్య, పానుగంటి నరసయ్య, మాదం తిరుపతి, మాడిశెట్టి అరుణ్ కుమార్, లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, నంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి, నాచారం శేఖర్ మరో ముగ్గురుని భవిష్యత్తులో కో ఆప్షన్ సభ్యులుగా,తీసుకోనున్నట్లు బాషికార్ల బాబు ని శాశ్వత ఆహ్వానితులుగా ఎన్నుకున్నారన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**
ఖమ్మం నగరం బురహాన్ పురం 51వ డివిజన్ నందు దాన్వాయిగూడెం వాస్తవ్యులు పోతాం లక్ష్మణ్ సాయి- వనిత దంపతుల కుమార్తె గానవి శ్రీ మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యాల సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

ఎదులాపురం కి చెందిన బద్దల శ్రీను కుమార్తె బద్దల శిరీష (16)గుండెపోటు తో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా సురేష్ నాయక్ వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# మందకృష్ణ కు పద్మశ్రీ రావడం గర్వించదగ్గ విషయం



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ను పద్మశ్రీ తో సత్కరించడం హర్షించదగ్గ విషయం అని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి బంగారు గల్ల కిరణ్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా చేర్యాల లో ఏర్పాటు చేసిన సమావేశం లో కిరణ్ మాట్లాడుతూ మాదిగలకు వర్గీకరణ సాధించి, మాదిగ జాతి అభ్యున్నతి కొరకు గత 33 సంవత్సరాలుగా కృషి చేసి, ఇప్పటికీ అదే పోరాట స్ఫూర్తి తో పని చేస్తున్న మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ రావడం, ఈ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం మన సామాజిక వర్గం మొత్తం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సమయ పాలన పాటించని వరంగల్ గాంధీ దవాఖాన వైద్య సిబ్బంది పై చర్యలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**
యాల్ల పాల్ల లేకుండా ఇష్టా రీతిగా వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వరంగల్ ఎంజీఎం వైద్య సిబ్బంది. లక్షల్లో జీతాలు తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర సరిహద్దుల నుంచి వస్తున్న పేద రోగులకు వైద్య సేవలు అందించకుండా ప్రైవేట్ వైద్యం వైపే మొగ్గు చూపుతున్న వరంగల్ ఎంజీఎం దవాఖానాలు పనిచేస్తున్నటువంటి నియమిత సిబ్బంది విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల వరంగల్ ఎంజీఎం దవాఖాన సందర్శనకు వచ్చిన పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మాజీమంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్ ఎంజీఎం దావకాన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విధులకు హాజరుకాని వైద్యుల పట్ల జిల్లా కలెక్టర్ సత్య శారద కు ఫిర్యాదు చేశారు.సమయపాలన పాటించని వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వారిపట్ల శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారి అటెండెన్స్ పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని భవిష్యత్తులో పేద రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వీరిపై చర్యలు తీసుకొని అవసరమైతే విధులకు చాలా కాలంగా దూరంగా ఉన్నటువంటి వైద్యులకు శాఖాపరమైన చర్యలు తీసుకొని పేద రోగులకు సహాయ సహకారాలు అందించాలని కోరగా, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎంజీఎం దవాఖానలో ఉన్న బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించి విధుల పట్ల అశ్రద్ధగా ఉన్న 77 మంది వైద్య సిబ్బంది పైన దవాఖాన సూపరింటెండెంట్ కు ఆదేశాలు జారీ చేస్తూ విధులు సక్రమంగా నిర్వహించని వైద్యులు వైద్య సిబ్బంది పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 77 మంది వైద్య సిబ్బందిలో 72 మంది వైద్యులే ఉన్నట్లు తెలియ వచ్చింది. వీరి పైన శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ దవాఖాన సూపరింటెంట్ కు ఆదేశాలు జారీ చేస్తూ వీరిని తక్షణమే శోకాస్ నోటీస్ జారీ చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సంజాయిషీ కోరినట్లు



తెలుస్తుంది. తూతూ మంత్రంగా కాకుండా ఇటువంటి చర్యలు నిరంతరాయంగా చేపడుతూ విధులకు డుమ్మా కొడుతున్న వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎంజీఎం లో విధులు నిర్వహిస్తూ ప్రైవేటు వైద్యం చేస్తున్న వైద్యులను పూర్తిగా విధులనుంచి తొలగిస్తూ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేద రోగులు కోరుకుంటున్నారు.



# సంక్షేమ,అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం%ఉ% వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ



శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లతో కలసి జిల్లా కలెక్టర్లు, సత్య శారద, రిజ్వాన్,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# విద్వేష రాజకీయాలకు 'నో' చెబుదాం!

## సంపాదకీయం...

**ప్రస్తుతం మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా క్యాబినెట్ హెూదాలో ఉన్న సీనియర్ బిజెపి నాయకుడు విజరు షా మీడియాలో పతాక శీర్షికలకెక్కారు. అదేదో గొప్ప పని చేసినందుకు కాదు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న కల్నల్ సోఫియా ఖురేషీ గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు. ఆ వ్యాఖ్యలపై దేశమంతటా దుమారం రేగింది. విజరుషా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అతడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ కూడా వచ్చింది. చివరికి హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా స్పందించాయి. కాని బిజెపి ప్రభుత్వం మాత్రం విజరుషాను వెనకేసుకొస్తూనే వుంది. అంటే రాజ్యాంగ వ్యవస్థల్ని సైతం ధిక్కరించి తమ విద్వేష రాజకీయాలను ప్రచారం చేయడానికి తయారౌతున్నారు! రాజ్యాంగ బద్ధంగా నిర్వహించవలసిన పదవుల్ని సైతం దుర్వినియోగ పరుస్తున్నారు. ఈ విజరు షా ఈ విధంగా అసభ్యకర, విద్వేషపూరిత వ్యాఖ్యలు బహిరంగంగా చేయడం ఇదేమీ మొదటిసారి కాదు. బహుశా పత్రికల్లో తన పేరు రావాలంటే ఇటువంటి అసహ్యకరమైన పనులను మళ్ళీ మళ్ళీ చేయడమే మార్గం అని అతగాడు భావిస్తున్నట్టుంది. దాదాపు పదేళ్ళ క్రితం, విజరు షా రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నాడు. అప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భార్యపై ఒక బహిరంగ వేదిక పైనుండి అతడి సమక్షం లోనే అసభ్యకరంగా వ్యాఖ్యలు చేశాడీ విజరు షా. దానిని ప్రజానీకం తీవ్రంగా విమర్శించింది.**

ఆ తర్వాత తాను అలాంటి వ్యాఖ్య చేసినందుకు "పది సార్లు" క్షమాపణ కోరినట్టు విజరు షా ప్రకటించుకున్నారు. చివరికి అతడు మంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఐతే నాలుగు నెలలు తిరగకుండానే అతడిని మళ్ళీ క్యాబినెట్ మంత్రిగా నియమించారు! 2020లో విజరు షా అటవీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు "షేరిని" అనే హిందీ సినిమా చిత్రీకరణ బాల్‌ఘాట్ వద్ద జరుగుతున్నప్పుడు అందులో నటిస్తున్న విద్యా బాలన్‌ను డిన్నర్‌కు ఆహ్వానించాడు. ఆమె ఆ ఆహ్వానాన్ని తిరస్కరించింది. దాంతో ఆ సినిమా షూటింగ్ ని



ఆపేయించాడీ షా. ఇంకొక సందర్భంలో రాట్లం అనే ఊరులో ఒక స్కూలులో జరుగుతున్న కార్యక్రమానికి ఇతడిని ముఖ్య అతిథిగా పిలిచారు. ఆ కార్యక్రమంలో ఆడపిల్లలకు టి-షర్ట్ లను పంపిణీ చేస్తున్నారు. ఆ సందర్భంలో షా చాలా అనుచితమైన రీతిలో "వాళ్ళకి రెండేసి టి-షర్టులివ్వండి. వాళ్ళు లోదుస్తులేం వేసుకుంటారో ఎవరికి తెలుసు?" అంటూ వ్యాఖ్యానించాడు! అతడి అసభ్యకర వ్యాఖ్యలను చివరికి స్కూలు పిల్లలు కూడా లక్ష్యం అయ్యారు. 2018లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఏవో నాలుగు మంచి మాటలు చెప్పి పోకుండా, "ఇప్పుడు గనుక మీరు చప్పట్లు కొట్టకపోతే వచ్చే జన్మలో మీరు ఇంటింటికీ చప్పట్లు కొట్టుకుంటూ తిరిగే వారిగా పుడతారు" అంటూ మాట్లాడారు. ఉపాధ్యాయులను అవమానపరచడమే కాదు, ట్రాన్స్‌జెండర్లను కూడా అవహేళన చేసే విధంగా మాట్లాడారు. 2022లో ఒక ఉపన్యాసంలో రాహుల్ గాంధీ గురించి ప్రస్తావిస్తూ అతడు బ్రహ్మచారిగా ఉండడానికి కారణం అతడికి 'మగతనం' లేకపోవడమే అంటూ చాలా నీచంగా మాట్లాడాడు. ఇప్పుడు తాజాగా కల్నల్ ఖురేషీ గురించి మాట్లాడుతూ ఆమె పాకిస్తాన్‌లో ప్రవేశించి ఉగ్రవాదులను "బట్టలూడదీసి నిలబెట్టిందంటూ" మాట్లాడాడు. అతగాడి వ్యాఖ్యల్లో అంతర్లీనంగా పదే పదే వ్యక్తమైన 'సెక్సిస్ట్" ధోరణి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఐనప్పటికీ, అతడితోపాటు ఆ బహిరంగ వేదికపై ఉన్న బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి ఉషా ఠాకూర్‌కు మాత్రం అతడి మాటల్లో అభ్యంతరకరమైనవేవీ తోచినట్టు లేదు. ఆమె ఆ వ్యాఖ్యలకు స్టేజి పైనే పగలబడి నవ్వారు. ఇంతవరకూ పేర్కొన్న సందర్భాలను చూస్తే వాటిలో మదం, విద్వేషం, అధికార దుర్వినియోగం వ్యక్తం అవుతున్నాయి. ఇదొక ఆందోళనకరమైన ధోరణి. పదే పదే విజరు షా ఈ విధంగా వ్యవహరించడం, అతడి సిగ్గుమాలిన ధోరణిని అతడి పార్టీ ప్రశ్నించకపోవడం దీర్ఘ కాలంగా కొనసాగుతోంది. ఆర్మీ ఆఫీసర్‌పై చేసిన వ్యాఖ్యలను తప్పకుండా అందరూ ఖండించి తీరాల్సిందే. కాని అంతటితోటే ఆగిపోతే మనకు బిజెపిలో లోతుగా వేళ్ళూనుకుని వున్న మనువాద, మహిళా-వ్యతిరేక ధోరణి కనిపించదు. విజరు షా ఒక్కడిలోనే ఈ ధోరణి కనిపిస్తోందనుకోకూడదు. అతడు బిజెపి వాస్తవ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. అందుకే ఒక్క ఉమాభారతి తప్ప బిజెపి లోని ఏ ఇతర మహిళా నేతా అతడి వ్యాఖ్యలను ఖండించలేదు. నిజానికి ఉషా ఠాకూర్‌తో సహా చాలా మంది మహిళా నేతలు, మంత్రులు విజరు షా ను సమర్థిస్తూ మాట్లాడారు. వారికెవరికీ అతడి వ్యాఖ్యలు అభ్యంతరకరంగా తోచలేదట! ఉమా భారతి కూడా సాటి మహిళ అయిన సోఫియా ఖురేషీపై వ్యాఖ్యానించినందుకు ఖండించలేదు. సైన్యం గురించి అలా వ్యాఖ్యానించడం తప్పు అని ఆమె భావించారు. ఆమెకున్న అతి జాతీయవాద ధోరణి ప్రకారం సైన్యం అన్ని ఇతర వ్యవస్థలకూ అతీతం. కనుక అటువంటి సైన్యం గురించి తప్పుగా, అవహేళనగా మాట్లాడడం అంటే దేశద్రోహం అవుతుంది. అందుకోసం ఆమె విజరు షా ను ఖండించవలసి వచ్చింది. మానభంగం కేసులో శిక్ష పడిన నేరస్తుడు ఆశారాం బాపు ను వెనకేసుకు వచ్చినవారిలో మొదటి వ్యక్తి ఉమాభారతి అన్న వాస్తవాన్ని మనం మరిచిపోకూడదు. మధ్యప్రదేశ్ బిజెపి శాఖలో మహిళల పరిస్థితి ఏమిటి? సాత్నా జిల్లా బిజెపి అధ్యక్షుడు తనకు అసభ్యకరంగా మెసేజ్‌లు పంపుతున్నాడంటూ ఒక మహిళా నేత ఆరోపించారు. పార్టీ ఆఫీసులో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉందంటూ ఆమె వాపోయారు. సింగ్రౌలీ జిల్లా బిజెపి అధ్యక్షుడు బార్ డాన్సర్లతో అసభ్యకర నృత్యాలు చేస్తున్న వీడియో వైరల్ అయ్యింది. మోహన్ యాదవ్ ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజుల్లోనే అతడు తన ఎదురుగా ఉన్న వ్యక్తి తల్లినీ, అక్కచెల్లెళ్ళనీ ఉద్దేశించి బూతులు తిడుతున్న వీడియో ఒకటి, కాంగ్రెస్ వర్కర్ల చేత "ఆంబోతు పాలు" (ఆవు పాలు కాదు సుమా) తాగిస్తానంటూ సవాలు చేసిన వీడియో మరొకటి వెలుగులోకి వచ్చాయి. ఇదీ బిజెపి సంస్కృతి. తమది సాంస్కృతిక సంస్థ అని ప్రకటించుకునే ఆరెస్సెస్ నుంచి ఎటువంటి సంస్కృతి పుట్టుకొస్తోందో దీనిని బట్టి తేటతెల్లం ఔతోంది. అందుకే ప్రధానమంత్రితో సహా ఏ బిజెపి నాయకులూ విజరు షా వ్యాఖ్యలను ఖండించలేదు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి గాని, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడికి గాని ఆ వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైనవేవీ కనిపించనేలేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోనేలేదు.

# కిడ్నీ రాకెట్ కేసులో సిఐడి ముమ్మర దర్యాప్తు

## మరో ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలుగుచూసిన కిడ్నీ రాకెట్ కేసులో మరో ఇద్దరిని గురువారం అరెస్టు చేశారు. సరూర్‌నగర్ అలకనంద హాస్పిటల్ కిడ్నీ రాకెట్ కేసులో సీఐడీ ముమ్మరంగా దర్యాప్తు జరుపుతోంది. కిడ్నీ రాకెట్ కేసులో పరారీలో మరో ఏడుగురు నిందితులు ఉన్నారు. గతంలో 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేస్ సీఐడీకి బదిలీ అయిన తర్వాత ఇద్దరినీ తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన శంకరన్, రమ్య అనే ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి దగ్గరి నుంచి పాస్‌పోర్ట్‌తో పాటు- రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నైలో అదుపులోకి తీసుకొని ట్రాన్సిట్ వారెంట్ మీద హైదరాబాద్‌కు తరలించారు. తమిళనాడులో పేదవారిని టార్గెట్ చేసి కిడ్నీ డొనేట్ చేయించినట్లు- అధికారులు గుర్తించారు. ఒక్కో ఆపరేషన్‌కు రూ. 10 లక్షలమేర నిందితులు వసూలు చేశారు. కిడ్నీ డొనేట్ చేసిన వారికి నిందితులు రూ.4 లక్షలు చెల్లించినట్లు- అధికారుల విచారణలో తేలింది. కాగా, అలకనంద ఆస్పత్రిలో జరిగే కిడ్నీ ఆపరేషన్లపై అధికారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేకుండా కిడ్నీ ఆపరేషన్లు చేస్తున్నట్లు- చెప్పారు. ఈ విషయంపై సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాన్ని సీఐడీ అధికారులు విచారించే అవకాశాలు ఉన్నాయి. దర్యాప్తు ముమ్మరంగా జరుపుతున్న కొద్దీ ఈ రాకెట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న లింకులు బయటపడుతున్నాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఈ ముఠా కార్యకలాపాలు కొనసాగించినట్లు- అధికారులు గుర్తించారు. సీఐడీ అధికారులు ఇప్పటికే సాంకేతిక ఆధారాలపై దృష్టి సారించారు. నిందితుల మొబైల్ ఫోన్లు, వాటిలోని వాట్సాప్ చాట్స్, బ్యాంకు లావాదేవీలు, సీసీ టీ-వీ ఫుటేజీల ఆధారంగా అధికారులు విచారణ చేస్తున్నారు. ఇదే క్రమంలో పాసుపోర్టులను, విదేశీ కాల్‌లాగ్స్‌ను అధికారులు పరిశీలిస్తున్నారు. ఏ ఒక్క నిందితుడు తప్పించుకోలేనంతగా ఫోరెన్సిక్ ఆధారాలను అధికారులు సేకరిస్తున్నారు.

# గద్దర్ అవార్డులపై చిరంజీవి హర్షం

## అవార్డు దక్కిన వారికి శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024పై అగ్ర కథానాయకుడు చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు దక్కించుకున్న ప్రతి ఒక్కరికీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపి-కై-న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటు-డు, -టె-క్నీషియన్‌కు ఎంతో ప్రేరణనిస్తుంది. అద్భుతమైన సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించటం, ఎంతో గొప్ప ప్రోత్సాహాన్నిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ మంత్రులు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చిరంజీవి తెలిపారు. గద్దర్ అవార్డుల ప్రకటనపై అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 'కమిటీ- కుర్రోళ్లు' చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల, చిత్ర బృందం సైతం సంతోషం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది.

# దళిత విద్యార్థులను అవమానించిన సెక్రటరీ

## గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చేయాలి

## అధ్యక్షులు కూరెళ్ళ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**

పిల్లల చేత వెట్టి పనులు చేయించేందుకు ఒడిగట్టిన గురుకులాల సెక్రటరీని వెంటనే తొలగించాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే మార్చాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తావని టిఎస్ఎస్ఏ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అవమానం.. దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా? వారేమైనా రాజులా అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని మండిపడ్డారు.ఈ దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిటికీ అవమానాలకు బాధలను భరిస్తూ ఈ దేశంలో మహాత్మ జ్యోతి బాపూలే దగ్గర నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కూడా ఎన్నో అవమానాలను ఎదురుకున్నారన్నారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు.. ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఉందన్నారు. గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా ? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలని అవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకుని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత జాతికి నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గలకు నాయ్యం చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు.ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని,అలుగు వర్షిణికి డ్రైవర్, ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటదన్నారు. తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉదృతం చేయాల్సి వస్తుందని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు కూరెళ్ళ మహేష్ కుమార్ ,దామల సత్యనారాయణలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూసారంబాగ్ చౌరస్తా, అంబేద్కర్ స్టార్ చౌరస్తాలో అంబేద్కర్ సాక్షిగా తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుకులాల సెక్రెటరీ అగ్రకుల అహంకారి అలుగు వర్షిణిని వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గారా సతీష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిటీపాక ప్రభాకర్, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు పవన్, సునీల్ నాయకులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ధోనీ సరైన మూడ్?లో లేకపోతే మాట్లాడడానికి ఆలోచిస్తా

## ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు

**అక్షిత ప్రతినిధి :**

చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ ఐపీఎల్?లో ప్లేఆఫ్స్?కు చేరడంలో విఫలమైంది. పేలవ ప్రదర్శనతో ఆ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. లీగ్ మధ్యలో లెజెండరీ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ జట్టు పగ్గాలు చేపట్టినా, చెన్నై ఆటతీరు మారలేదు. ఈ క్రమంలో ధోనీ నాయకత్వంపై ఆ జట్టు స్టార్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్?గా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్? పాడ్?కాస్ట్?లో మాట్లాడిన జడ్డూ, ధోనీని తొలిసారి కలిసిన సందర్భం, అతడి కెప్టెన్సీ గురించి కొన్ని విషయాలు షేర్ చేసుకున్నాడు.'ధోనీని నేను 2005లో తొలిసారి చెన్నైలో కలిశాను. అప్పుడు ఛాలెంజర్స్ ట్రోఫీ జరుగుతుంది. అప్పుడు నేను ఫ్లైట్?లో ముంబయి నుంచి వస్తున్నాను. అదే విమానంలో ధోనీ కూడా ఉన్నాడు. అయితే నాది ఎకానమీ క్లాస్, తనది బిజినెస్ క్లాస్. అయితే ధోనీ ఈ విమానంలో ఉన్నాడంటూ అక్కడ అందరూ మాట్లాడుకున్నారు. కానీ నేను అతడిని కలవడానికి సంకోచించాను. ఇప్పటికీ ధోనీ సరైన మూడ్?లో లేకపోతే నేను తనతో మాట్లాడడానికి ఆలోచిస్తాను. అతడు ఏమీ అనడు. కానీ, తాను మాట్లాడే మూడ్?లో లేడని ధోనీ ముఖం చూస్తే తెలిసిపోతుంది'అని జడేజా చెప్పుకొచ్చాడు.అలాగే ధోనీని తొలిసారి కలిసినప్పుడు ఏం జరిగిందో కూడా జడేజా వివరంగా చెప్పాడు. అప్పుడు ధోనీ ఫోన్ పోయిందట. అలా జరగడం వల్ల ధోనీ నుంచి తాను తప్పించుకున్నానని అన్నాడు. 'విమానంలో ధోనీని చూసినప్పుడు, నేను చిన్నవాడిని. అప్పుడు అతడు పొడవైన జుట్టుతో ఉన్నాడు. ఇక ఎయిర్?పోర్ట్?లో దిగాక, మేమంతా ధోనీతో కలిసి హోటల్‌కు వెళ్లాలని మా మేనేజర్ చెప్పాడు. అంతే నాకు కాస్త బెరుకుగా అనిపించింది. నేను ధోనీతో ఎలా వెళ్లాలి అనుకున్నా. ఎంతైనా అతడు ధోనీ అని చాలా



ఆలోచించా''కానీ, అదృష్టవశాత్తూ అప్పుడే ధోనీ తన ఫోన్‌ను పారేసుకున్నాడు. దాని కోసం అతడు అక్కడే వెయిట్ చేస్తున్నాడు. అతడిని తప్పించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నా. మరి ఆ సమయంలో నేను ధోనీతో ఏం మాట్లాడాలి? అని ఆలోచించేవాణ్ని' అని జడేజా తొలిసారి ధోనీని కలిసిన సందర్భంగా గురించి చెప్పాడు.నీ తన పర్సనల్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. అతడు పర్సనల్ రికార్డ్స్ కోసం కాదు, జట్టు కోసమే ఆడుతాడు. 'ధోనీ పర్సనర్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. తను సెంచరీ, హాఫ్ సెంచరీల గురించి అస్సలు ఆలోచించడు. ఎల్లప్పుడూ జట్టులోని 10 మంది గురించే ఆలోచిస్తాడు' అని జడ్డూ పేర్కొన్నాడు.కాగా, ధోనీ-జడేజా అటు టీమ్ఇండియా, ఇటు ఐపీఎల్?లో చాలా ఏళ్లపాటు కలిసి ఆడారు. ధోనీ కెప్టెన్సీలో జడేజా టీమ్ఇండియాతో పాటు, చెన్నై జట్టు డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో చెన్నై ఐదుసార్లు ఛాంపియన్?గా నిలిచింది. కానీ, ఈసారి పేలవ ప్రదర్శన వల్ల లీగ్ దశలోనే నిష్క్రమించింది.



# విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు

## మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్?కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్?తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్?తో? జరిగిన సంభాషణను రివీల్ చేశాడు.టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్?ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు.

# పారిశ్రామికం డీలా..

## ఎనిమిది నెలల కనిష్ఠస్థాయికి పడిపోయిన వృద్ధి ఏప్రిల్ నెలలో 2.7 శాతంగా నమోదైన ఐఐపీ గతేడాదితో పోలిస్తే సగానికి పడిపోయిన ప్రగతి

పారిశ్రామిక రంగం డీలా పడింది. మోదీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు తీసుకుంటున్న చర్యలు ఉత్తవేనని తేలిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని కేంద్ర సర్కారు చెప్తున్న మాటలకు, గణాంకాలకు పొంతనలేకుండా పోయింది. మొన్నటికి మొన్న కీలక రంగాలు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోగా..తాజాగా పారిశ్రామిక రంగం ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఏప్రిల్ నెలకుగాను పారిశ్రామిక రంగంలో వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. తయారీ రంగంలోపాటు గనులు, విద్యుత్తు రంగాలు నిరాశాజనక పనితీరుతో ఐఐపీ డీలా పడింది.

**నూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పారిశ్రామికం మళ్లీ పడకేసింది. ఆర్థిక వృద్ధిలో నాలుగో స్థానానికి చేరుకోనున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోదీ సర్కార్‌కు పారిశ్రామిక ప్రగతి రూపంలో గట్టి షాక్ తగిలింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెలలోనే ఢీలాపడింది. రికార్డు స్థాయిలో పెరుగుతూ వచ్చిన పారిశ్రామిక ప్రగతికి బ్రేకులు పడ్డాయి. తయారీ రంగంతోపాటు గనులు, విద్యుత్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో ఐఐపీ ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఏప్రిల్ నెలలో కేవలం 2.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే సగానికి సగం పడిపోయింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. మార్చి నెలలో నమోదైన వృద్ధిరేటును మళ్లీ సవరించింది. గతంలో 3 శాతంగా ఉంటుందని అంచనాను విడుదల చేసిన గణాంకాల శాఖ ఈసారి దీనిని 3.9 శాతానికి సవరించింది.

### ఢీలా పడిన తయారీ, గనులు


దేశ వృద్ధి, పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న తయారీ రంగంలో నిస్తేజం ఆవహించింది. గత కొన్ని నెలలుగా పరుగులు పెట్టిన తయారీ రంగం వెనుకంజవేసింది. గత నెలకుగాను ఈ రంగంలో వృద్ధి 3.4 శాతానికి పరిమితమైంది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 4.2 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది. దీంతోపాటు గనుల రంగంలో వృద్ధి ప్రతికూలానికి పడిపోయింది. దేశవ్యాప్తంగా ఉన్న గనుల్లో ఖనిజ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో గత నెలకుగాను ఈ రంగంలో వృద్ధి మైనస్ 0.2 శాతానికి పడిపోయింది. అంతక్రితం ఏడాది ఇది 6.8 శాతంగా నమోదైంది. అలాగే విద్యుత్ రంగంలో వృద్ధి ఒక్క శాతానికి పరిమితమైంది. ఏప్రిల్ 2024లో ఇది 10.2 శాతంగా ఉన్నది.

### క్యాపిటల్ గూడ్స్ సెగ్మెంట్ ఫర్వాలేదు..

ఇతర రంగాలతో పోలిస్తే క్యాపిటల్ గూడ్స్ రంగం అంచనాలకుమించి రాణించింది. గత నెలలో ఈ రంగంలో వృద్ధి 20.3 శాతంగా నమోదైంది. ఏడాది క్రితం ఇదే నెలలో నమోదైన 2.8 శాతంతో పోలిస్తే భారీగా పెరిగింది. ఏడాది క్రితం ఇదే నెలలో 10.5 శాతం వృద్ధిని కనబరిచిన కన్జ్యూమర్ డ్యూరబుల్ విభాగం ఈసారికిగాను 6.4 శాతంతో సరిపెట్టుకున్నది. మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలు కూడా పడకేశాయి. ఈ రెండు విభాగాలు నాలుగు శాతం వృద్ధితో సరిపెట్టుకున్నాయి. గతేడాది వచ్చిన వృద్ధి 8.5 శాతంతో పోలిస్తే సగానికి సగం పడిపోయింది. ప్రాథమిక వస్తువులు 0.4 శాతం మాత్రమే కనబరిచాయి.

### కీలక రంగాలది అదే దారి

కీలక రంగాలు ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఏప్రిల్ నెలకుగాను ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోతూ 0.5 శాతంగా నమోదైంది. క్రూడాయిల్, సహజ వాయువు రంగాలు ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకోవడం ఇందుకు కారణం. ప్రతీకార సుంకాలపై అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో గతేడాది 4.6 శాతంగా నమోదైన వృద్ధి ఈసారి తిరోగమన బాటపట్టింది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# 26 వేల కోట్ల రుణాలు రైటాఫ్..

## బ్యాలెన్స్ షీట్స్ నుంచి తొలగించిన ఎస్బీఐ

## 2024-25లో భారీ స్థాయిలో రుణాలను రైటాఫ్ చేసిన బ్యాంకింగ్ దిగ్గజం

: ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు ప్రైవేట్ బ్యాంకులు భారీ స్థాయిలో రుణాలను రైటాఫ్ చేశాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వరంగ బ్యాంకుల కన్నా ప్రైవేట్ రంగ బ్యాంకులు అన్ సెక్యూర్డ్ రుణాలను పెద్దమొత్తంలో రైటాఫ్ చేశాయి. వీటిలో దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) అత్యధికంగా రూ.26 వేల కోట్లకు పైగా రుణాలను తన బ్యాలెన్స్ షీట్స్ నుంచి తీసివేసింది.అంతక్రితం ఏడాది రైటాఫ్ చేసిన రూ.17,645 కోట్లతో పోలిస్తే ఇంచుమించు రూ.10 వేల కోట్లకు పెరిగాయి. ప్రభుత్వరంగ బ్యాంకులతో పోలిస్తే ప్రైవేట్ బ్యాంకులు అధిక మొత్తంలో రుణాలను రైటాఫ్ చేయడం విశేషం. గతేడాది ఐసీఐసీఐ బ్యాంక్ రూ.9,271 కోట్ల రుణాలను తన ఖాతా పుస్తకం నుంచి తొలగించింది. 2023-24లో రైటాఫ్ చేసిన రూ.6,091 కోట్ల కంటే ఇది 50 శాతం అధికం. అలాగే యాక్సిస్ బ్యాంక్ కూడా రూ.11,833 కోట్ల మొండి బకాయిలను తన ఖాతాలోంచి తీసివేసింది.

### ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాలే..

చిన్నస్థాయి రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారు అధికంగా ఉంటున్నారని రిజర్వుబ్యాంక్ ఆందోళన వ్యక్తంచేసింది. వీటిలో ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రంగాల్లో అత్యధికంగా ఉంటున్నాయని, వీటిని తగ్గించడానికి బ్యాంకులు పెద్దగా చర్యలు తీసుకోవడం లేదని హెచ్చరిస్తున్నది. పూచీకత్తు లేకుండా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నాయని, వీటి వల్ల ఆయా సంస్థల ఆర్థిక స్థితిగతులపై ప్రతికూల ప్రభావం పడనున్నదని గతంలోనే రిజర్వు బ్యాంక్ హెచ్చరించింది.

# అంతరాష్ట్ర నిందితుడి అరెస్ట్

పెట్రోల్ బంక్ లే టార్గెట్

- రూ.2 లక్షల నగదు, ఒక మోటార్ సైకిల్, ఆరు ఏటీఎం కార్డులు, ఒక మొబైల్ ఫోన్ స్వాదీనం

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజు





**మిర్యాలగూడ, మే 29 అక్షిత ప్రతినిధి :**

పెట్రోల్ బంక్‌లే టార్గెట్‌గా మోసాలకు పాల్పడుతూ డబ్బులను దోచుకుంటున్న అంతరాష్ట్ర నిందితుడిని ఆరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 11న నాగార్జున సాగర్‌లోని పైలాన్ కాలనీలో హైవే పక్కన గల భారత్ పెట్రోల్ బంక్‌లోకి ఒక వ్యక్తి వెళ్లి అక్కడ పనిచేసే పంప్ బాయ్‌తో తన బావకు ఆరోగ్యం బాగోలేదని డబ్బులు అత్యవసరమని చెప్పి కర్ణాటక బ్యాంక్‌కు సంబంధించిన ఏటీఎం డెబిట్‌కార్డు ఇచ్చి మొదటిసారి స్వైపింగ్ మిషన్‌లో స్వైప్ చేసి రూ.35,350 తీసుకోని వెంటనే రెండవసారి స్వైప్ చేసి రూ.30,250 తీసుకున్నాడు. పంప్ బాయ్ లంచ్‌కు వెళ్లే సమయంలో బిజీగా ఉన్నది చూసి స్వైపింగ్ మిషన్‌ను తీసుకోని మోసపూరితంగా తన డబ్బులను వాయిడ్ అనే యాప్ ద్వారా తిరిగి తన అకౌంట్‌లోకిరిటర్న్ చేసుకున్నాడు. ఆతను వెళ్లిన అనంతరం డబ్బులు తేడా రావడంతో ఈనెల 16న బ్యాంక్‌కు వెళ్లి చెక్ చేసుకోగా డెబిట్ కార్డు ద్వారా స్వైప్ చేసిన డబ్బులు తిరిగి ఆతని అకౌంట్‌కు వెళ్లినట్లు తెలిసిందని బంక్ యజమాని బొమ్మిరెడ్డి బ్రహ్మారెడ్డి విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గురువారం పైలాన్ కాలనీలో పోలీసులు నేర పరిశోధనలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా సాగర్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద బైక్‌పై ఒక వ్యక్తి పోలీసులను చూసి వెనక్కి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకోని విచారించారు. తనది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నర్సారావుపేట మండలం, రావిపాడు గ్రామమని తన పేరు అనాల శివ అని తాను చేసిన నేరాల లిస్ట్‌ను పోలీసులకు తెలిపాడు. ఇదేవిధంగా 33 పెట్రోల్ బంక్‌లలో నేరానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఇటీవల కాలంలో విజయపురి టౌన్, సూర్యాపేట రూరల్, మునగాల, జగ్గయ్యపేట (ఆంధ్రా), మేడికొండూరు (ఆంధ్రా), జి.కొండూరు (ఆంధ్రా)లతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల, గుంటూరు, విజయవాడ, పెడన, గుడివాడ, నాగులపాడు, ఒంగోలు, వినుకొండ, ఎడ్లపాడు, చౌడవరం, పురిచేడు, దర్శి, పిడుగురాళ్ల, తెనాలి, కందుకూరు, పొదిలి, గిద్దలూరులలో ఇదే తరహా నేరాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. వరుసగా మోసాలకు పాల్పడుతున్న ఇతనికి స్పెషల్ ఐడీ నెంబర్‌ను ఎంటర్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నేరస్థుడి నుంచి రూ.2లక్షల నగదు, గ్లామర్ బైక్, ఆరు ఏటీఎం కార్డులు, ఒక మొబైల్‌ను స్వాదీనం చేసుకోని నిందితుడిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ సంపత్, పోలీసు సిబ్బంది రామకోటి, జావెద్, సురేష్, సతీష్, వెంకన్న ఉన్నారు.

# ఈ పాస్ మెషిన్ తోనే ఎరువుల విక్రయాలు

డీలర్లు విక్రయధ రల పట్టికలను షాపులలో విధిగా ఏర్పాటు చేయాలి

నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

**మిర్యాలగూడ, మే 29 అక్షిత ప్రతినిధి :**

రైతులకు నాసిరకం విత్తనాలు పురుగు మందులు అమ్మి కీడు తలపెట్టొద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పిశ్రావణ్ కుమార్ అన్నారు. మిర్యాలగూడ మండల రైతువేదికలో గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఇన్పుట్ డీలర్లను వానాకాలం సీజన్లో సమాయత్త పరుస్తూ నిర్వహించిన పునశ్చరణ సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డీలర్లు అందరూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విత్తనాలు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మరాదని, ఎరువులు ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు పెడదారి కట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. డీలర్లు అందరు షాప్ లలో విక్రయ ధరల బోర్డులను విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఎడిఎ డి.సైదానాయక్, ఇన్చార్జ్ ఏడిఏ మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారులు శివరాంకుమార్, విశ్వం, సరిత, కిషోర్ నాయక్, డివిజన్ పరిధిలోని డీలర్లు, ఏఈవోలు రమేష్ నాయక్, షఫీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

పాక్‌తో యుద్ధం అర్థాంతరంగా ఎందుకు ఆపారు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికి ఎందుకు తలొగ్గారు



యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు

గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు

ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు

జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్థాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్థాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

తొలి బడి అమ్మ ఒడి .. మలి బడి అంగన్‌వాడీ

సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం అక్షిత ప్రతినిధి :**

తొలి బడి అమ్మ ఒడి అయితే... .. మలి బడి అంగన్‌వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు ,సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డు వద్ద 6.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు- చేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు- ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృదా చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటు-గా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటు-లో ఉంచామన్నారు. త్వరలోనే గర్బిణులు కింద కూర్చోకుండా అన్ని కేంద్రాల్లో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పథకం కింద మంజూరైన రూ.74.64 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎసే వారు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుంచి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం... ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటీ-డీఏ పీవో రాహుల్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... కౌమార బాలికల్లో రక్తహీనత నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరుతో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీం ఆసీఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు- తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాలో 50,269 మంది బాలికలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నాగలక్ష్మీ, సీపీవో సంజీవరావు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి స్వర్ణలత లెనీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్
శుక్రవారం, 30 మే 2025
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# కన్నడ భాషా వివాదం.. క్లారిటీ ఇచ్చిన కమల్ హాసన్

సీనియర్ నటుడు కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటున్నారు కమల్. అయితే ఆయన ఓ సందర్భంలో కన్నడ భాషపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. శివరాజ్ కుమార్ ను ఉద్దేశిస్తూ.. కన్నడ కూడా తమిళం నుంచే పుట్టిందని అనడంతో కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్ హాసన్ క్షమాపణలు చెప్పకపోతే థగ్ లైఫ్ సినిమాని ఆడనివ్వం అంటూ సీరియస్ అయ్యారు. పలువురు రాజకీయ నాయకులు కూడా ఈ ఇష్యూపై మండిపడ్డారు. ఈ క్రమంలో కమల హాసన్ స్పందించారు. ఆ వ్యాఖ్యలు నేను కేవలం ప్రేమతో చేసిన వ్యాఖ్యలేనని.. తనకు వేరే ఉద్దేశం లేదంటూ క్లారిటీ ఇచ్చారు. నేను ప్రేమతో అలా చెప్పాను. ఎంతోమంది చరిత్రకారులు భాషా చరిత్ర గురించి నాకు చెప్పగా, నేను అలానే అన్నాననే తప్ప నా కామెంట్స్‌లో మరో ఉద్దేశం లేదు. తమిళనాడు అరుదైన రాష్ట్రం. ఎంతో విశాల దృక్పథం కలిగినది, తమిళనాడులో కేవలం తమిళులే కాకుండా ఇతర భాషా నేపథ్యం ఉన్నవారు కూడా అత్యున్నత పదవులు అలంకరించారు. ఓ మేనన్ (ఎంజీ రామచంద్రన్) ముఖ్యమంత్రిగా చేశారు. ఓ రెడ్డి (ఒమందూర్ రామసామి రెడ్డియార్) సీఎం అయ్యారు. మైసూర్ సంస్థానంలో పనిచేసిన నరసింహన్ రంగచారి చేశారు.



# ఇది ప్రతి ఇంట్లో జరిగే కథ



'నటుడిగా నాకు సంతృప్తినిచ్చిన సినిమాల్లో 'షష్టిపూర్తి' ఒకటి. ఇది ప్రతి ఇంట్లో జరిగే కథ. అందుకే ప్రతి ఒక్కరికీ ఈ సినిమా కనెక్ట్ అవుతుంది.' అని డా.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. అర్చన, రూపేష్, ఆకాంక్షసింగ్ ప్రధాన పాత్రధారులు. పవన్‌ప్రభ దర్శకుడు. రూపేశ్ నిర్మాత. రేపు సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. 'మనం ఏ పాత్ర పోషించినా ఆ పాత్రే గుర్తుండాలనేది నా సూత్రం. ఇది నా అయిదో జనరేషన్. ఇప్పటికీ నాకోసం 'షష్టిపూర్తి' లాంటి పాత్రలు రాస్తున్నారంటే అది నా అదృష్టం.తల్లిదండ్రుల పెళ్లిని పిల్లలు చూడలేరు. అందుకే అమ్మనాన్నలకు 'షష్టిపూర్తి' చేసి వారి కోరిక తీర్చుకుంటారు. ఇది ఓ గొప్ప సాంప్రదాయం. ఈ నేపథ్యంలో వచ్చే కథల్నీ, పాత్రల్నీ అస్సలు మిస్సవ్వకూడదనే ఈ సినిమాలో నటించాను. కళాకారుడికి ఆకలి, దాహం తీరదు. ఎన్ని గొప్పపాత్రలు చేసినా ఇంకా కావాలని కోరుకుంటాడు. నేనూ అంతే. ఇందులో అద్భుతమైన పాత్ర దొరికింది. మంచి సహనటులు, ఇళయరాజా సంగీతం, చక్కని కథ ఇంతకు మించి ఇంకేం కావాలి. 'షష్టిపూర్తి' తప్పకుండా అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చుతుంది.' అని నమ్మకం వ్యక్తం చేశారు రాజేంద్రప్రసాద్.

# సూపర్ నాచురల్ మార్గన్

వ ఎల్టీ టాలెంటెడ్ హీరో విజయ్ ఆంటోని నటించిన మర్డర్ మిస్టరీ క్రై థ్రిల్లర్ 'మార్గన్'. విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్ నిర్మించిన ఈ చిత్రానికి లియో జాన్‌పాల్ దర్శకుడు. జూన్ 27న సినిమా విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. 'గొప్ప ఎడిటర్ అయిన లియో జాన్‌పాల్ ఈ కథ చెప్పిన విధానం నాకు నచ్చింది. ఇదొక సూపర్ నాచురల్ థ్రిల్లర్. ప్రేక్షకుల్ని ఉత్కంఠకు గురిచేసే అంశాలు ఇందులో మెండుగా ఉంటాయి. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా అవుతుంది' అని విజయ్ ఆంటోని నమ్మకం వెలిబుచ్చారు.






# ఈ కథ మా అమ్మాయికోసం రాశా

'ఇది మా అమ్మాయికోసం రానుకున్న కథ. కానీ హీరో పాత్ర చాలా బాగా ఎలివేటైంది. మా అమ్మాయితో పాటు నిరంజన్ కూడా అద్భుతంగా నటించాడు. తెలుగు ఆడియన్స్ నాపై చూపించిన అభిమానాన్ని నా కుమార్తెపై కూడా చూపిస్తారని ఆశిస్తున్నా. జానాలకు ఈ సినిమా నచ్చుతుందని నా నమ్మకం.' అని అర్జున్ సర్జా అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'సీతా పయనం'. ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రంలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్‌రాజ్, కోవై సరళ కీలక పాత్రధారులు.అర్జున్, ధ్రువ సర్జా పవర్‌ఫుల్ పాత్రలు పోషించారు. త్వరలో సినిమా విడుదల కానుంది. బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో అర్జున్ మాట్లాడారు. అగ్ర దర్శకులు సుకుమార్, ఉపేంద్ర ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఇంకా ఐశ్వర్య అర్జున్, నిరంజన్, మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్, గీత రచయిత చంద్రబోస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆకాశాన్ని ఎంతకని వెలకడతారు?

రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ నటించిన ప్రతిష్ఠాత్మక పానిండియా జానపద చిత్రం 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ కథానాయిక. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఎ.దయాకర్‌రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని మూడు పాటల్ని మేకర్స్ విడుదల చేయగా, చెన్నైలో ఘనంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సినిమాలోని నాలుగో గీతాన్ని విడుదల చేశారు. కథానాయిక నిధి అగర్వాల్, సమర్పకుడు ఏ.ఎం.రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణ, నటులు సత్యరాజ్, నాజర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సినిమా విజయం పట్ల వారంతా నమ్మకం వెలిబుచ్చారు.

# బిఆర్ఎస్‌లో దయ్యాలను పెంచి పోషించిన కెసిఆర్

## పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారు

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత కామెంట్స్పై ఆయన రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని.. ఆయన కూతురు కవిత చెప్పిన దాంట్లో అబద్ధం ఏమి లేదు. బీఆర్ఎస్లో ఆ దెయ్యాలను పెంచి పోషించింది స్వయంగా కేసీఆరేనని జూపల్లి హాట్ కామెంట్స్ చేశారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. గత పదేళ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులకు ప్రతి నెల మా ప్రభుత్వం వడ్డీ కడుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ఆగం చేసిన.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం పథకాలను ఆపకుండా నిరంతరంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. కానీ అమెరికా మాట విని మధ్యలోనే ఆపరేషన్ సిందూర్ ఆపడం సరికాదని అన్నారు. ఇందిరాగాంధీ ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపారని.. ఆమె హయాంలో పాక్‌తో యుద్ధం ఆపడానికి అమెరికా రాయబారం చేస్తే అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అగ్రరాజ్యానికి తేల్చి చెప్పారని గుర్తు చేశారు. ఇక, తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపు దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 70, 80 శాతం సీట్లు- కైవసం చేసుకోవాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని బిజెపి సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కును రాయపోల్ మండల పరిధిలోని ముంగిసపల్లి ఎస్సీ కాలనీకి చెందిన లబ్ధిదారులైన కొమ్ము రేణుకకు 19,500/- వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం అందజేయడం జరిగింది. ఇంకా ఎవరైనా హాస్పిటల్ లో చూపించిన పత్రాలను మాకు అందజేసినట్లయితే లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల రవి, నాగరాజు, విజయ్ కుమార్, కరుణాకర్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఉల్లాసం

## ఆమనగల్లు హెూమియోపతి వైద్యురాలు డా.భవాని



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

మానసిక, శారీరక ఆరోగ్యం, ఆరోగ్యం పెంపొందించడానికి యోగ తోడ్పడుతుందని ఆమనగల్లు హెూమియోపతి వైద్యురాలు డాక్టర్ భవాని అన్నారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 11వ అంతర్జాతీయ యోగా డే పురస్కరించుకొని హెూమియోపతి వైద్యురాలు ఆధ్వర్యంలో యోగ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి యోగ ఆసనాలు చేయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యోగ ఫర్ వన్,హెల్త్ వన్ హెల్త్, అని గ్రామ ప్రజలతో నినాదాలు చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు రెండు గంటలపాటు యోగా చేసినట్లయితే ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో చిన్నపిల్లలకు, వయోవృద్ధులకు యోగ నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్లు పరమేష్,శ్రావణి ఏఎన్ఎం జ్యోతి, గురుస్వామి,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ వర్కర్లు వెంకటమ్మ,అన్నపూర్ణ, సుందరమ పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం

## ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ ప్రభుత్వం అర్చక వెల్ఫేర్ బోర్డు సమావేశంలో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ అర్చక ఉద్యోగ కార్యచరణ ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి అర్చక ఉద్యోగికి రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, పదవీ విరమణ పొందే అర్చకులకు రూ.8 లక్షల గ్రాట్యుటీ, అలాగే పదవీ విరమణ అనంతరం రూ.10,000 నుంచి రూ.20,000 వరకు నెలవారీ పెన్షన్ మంజూరు చేయాలని తీర్మానించడం విశేషమని తెలిపారు. అర్చకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య, దేవాలయ కమిషనర్ శ్రీ వెంకటరావు, లకు అర్చకుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

## రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ

## ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు

## ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు

## అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**







అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు- గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

## ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత

## భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 30 మే 2025 పేజీలు : 8

# భవిత కేంద్రం పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 3లో



## పశువుల అక్రమ రవాణకు "చెక్" పోస్టులు

వార్త 8లో



## కురుమ సంఘ భవనానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, ఎంపీ

వార్త 8లో

# పకడ్బందీగా... ప్రజా సంక్షేమం

-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
-ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
-వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
-ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ధాన్యం కొనుగోలు వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక
వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు




వార్త 2లో



## జైహింద్ సభకు తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ దళం..

వార్త 8లో

# పకడ్బందీగా... ప్రజా సంక్షేమం

**-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి**

**-వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు**

**-ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ధాన్యం కొనుగోలు వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ధాన్యం కొనుగోలు వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు.మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు.భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జూన్ 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని ప్రతి నెలా ఆరోగ్య శ్రీ డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు.సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమీక్ష లో లివ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎరువుల విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్



వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు. సమీక్ష లో రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు.హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు.జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్ హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు.సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు. నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. మిగిలిన 1433 పైగా దరఖాస్తుల్లో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ పలువురు ఎమ్మెల్యేలు ఎంపీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అదనపు కలెక్టర్ లు పి శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ డిఆర్వో ఏ పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రం పనులను వేగవంతం చేయాలి



## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నాంపల్లి, అక్షిత న్యూస్ :**

భవిత కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాలలో కల్పించాల్సిన మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూము, ఇతర అన్ని సౌకర్యాలు భవిత కేంద్రంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎంఈఓతో పాటు, ఇంజనీరింగ్ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి వహించి పూర్తిచేయాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ వెంకన్న, ఆర్ఐ విజయ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# వైయస్ రాజారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ...

## వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని: ప్రవీణ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో వైయస్ రాజారెడ్డి... 100వ పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ చేయడం జరిగినది... వైయస్ రాజశేఖర్ రెడ్డి... జగన్మోహన్ రెడ్డి... గొప్ప కుటుంబాన్ని దేశ ప్రజలకు ఒక విలువలకు రాజారెడ్డి కుటుంబం... అంటే ఒక నమ్మకం ఆ నమ్మకము వైఎస్ రాజశేఖర్ రెడ్డి అదే నమ్మకం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను, సుఖాలను దగ్గరుండి చూసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి... ప్రతి కష్టాన్ని గుర్తించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి... అలాంటి గొప్ప కుటుంబాన్ని ఏర్పాటుచేసిన మంచి నాయకుడు వైఎస్ రాజారెడ్డి... పుట్టినరోజు జరపడం చాలా సంతోషకరమైన మంచి మనుషులకు ప్రజల్లో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని... జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామ వాసి బొడ్డు ప్రవీణ్ అన్నారు.

# నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

రైతులు లూజు, నకిలీ పత్తి, వరి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రం లోని ఇందుగుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డిపో)ఎన్ డి సిఎంఎస్ ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు లూజు, నకిలీ పత్తి, వరి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని,ప్రభుత్వం ఎంపిక చేసిన ధ్రువీకరించిన ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. నల్లగొండ జిల్లాలో రెండు వారాల ముందుగానే వర్షాలు కురిసాయని ఇది మంచి శుభ పరిణామమన్నారు. దీనితో రైతులు వరి దుక్కులు దున్నుకొని చదును చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఎన్ డి సిఎంఎస్ మాడ్గులపల్లి డిపో ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడారు. రైతులు మూస పద్ధతిలో వరి, పత్తి పంటలను మాత్రమే వేయకుండా పంట మార్పిడి విధానం చేపట్టాలన్నారు. పంట మార్పిడి విధానంతో భూసారం పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎక్కడ విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి,తిప్పర్తి, మండల వ్యవసాయ అధికారులు సన్నీ రాజ్ లు ఎన్ డి సిఎంఎస్ దుకాణం నిర్వాహకులు వల్లపురెడ్డి యాదగిరి రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, వల్లపురెడ్డి వెంకట్ రెడ్డి తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలి

కొమురవెల్లి అక్షిత న్యూస్:

రాబోవు బక్రీద్ పండుగను పురస్కరించుకొని కొమరవెల్లి ఎస్ఐ రాజు, కొమురవెల్లి మండలంలోని వివిధ గ్రామాల పెద్ద మనుషులు బిజెపి బీజేవైఎం మరియు హిందూ వాహిని సభ్యులతో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సిపి మేడం ఆదేశానుసారం గోవుల అక్రమ రవాణా మరియు వాటిని వధించకుండా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.ఆవులను కొనుగోలు చేసినప్పుడు రసీదు ఉన్నటువంటి వాటిని మాత్రమే అనుమతి ఉంటుందని తెలియజేయడం జరిగింది. ముస్లిం సోదరులకు కూడా కొనుగోలు చేసినప్పుడు రసీదును తప్పకుండా తీసుకోవాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని సూచించారు. కొమురవెల్లి ఎస్ఐ రాజు పీస్ కమిటీ మీటింగ్లో సభ్యులను మీకు ఎలాంటి సమాచారం వచ్చిన పోలీసులకు తెలియజేయాలని మీరు చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని తెలియజేయడం జరిగింది. శాంతి భద్రతల మధ్య పండుగను జరుపుకోవాలని సూచించారు.



# ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి...!

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్ర పరిధిలో, అలాగే కంచనపల్లి గ్రామ పంచాయతీలో పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# దళిత విద్యార్థులను అవమానపరిచిన గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి

**-అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పిల్లల చేత పనులు చేయించి టాయిలెట్స్ క్లీన్ చేపించటం చాలా అవమానకరం కాబట్టి ఆమెని వెంటనే తొలగించి ఎస్సీ గురుకులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది.గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే మార్చాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తావని టిఎస్ ఎస్ఏ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అవమానం దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా వారేమైనా రాజుల అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలి.ఈ దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిటికీ అవమానాలకు బాధలను భరిస్తూ ఈ దేశంలో మాత్మ జ్యోతిబాపూలే దగ్గర నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కూడా అవమానాలు ఎదురుకున్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు ఆటల్లో ఉద్యోగాల్లో వస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఉన్నది గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా వారు వచ్చేది



పూరి గుడిసెలనుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలి అంటమనేది చాలా అవమానం ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదు వెంటనే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చిర్రగూడూర్ గ్రామానికి చెందిన ఝాన్సీరానికి డాక్టర్ రేట్

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చిర్ర గూడూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య ల కూతురు ఝాన్సీ రాణి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హైదరాబాద్ ఉస్మానియా



యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ డిపార్ట్మెంట్లోని ఎనాలైటికల్ మెథడ్, డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ అండ్ యాంటీ హైపర్ టేప్సన్ డ్రగ్స్ బై యూజింగ్ యు పి ఎల్ సి, హెచ్ పి ఎల్ సి, ఎల్ సి ఎం సి / ఎమ్మెస్ లో ప్రొఫెసర్ శివరాజ్ పర్యవేక్షణలో పరిశోధన చేయడం జరిగింది. ఐదు సంవత్సరకాలంలో పలు పరిశోధనలు విజయవంతం కావడంతో బుధవారం రోజున హెచ్ ఓ డి ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ మాధవరెడ్డి, ప్రొఫెసర్ జ్యోతుల చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టర్ పట్టాను ఇవ్వడం జరిగింది. డాక్టరేట్ పొందిన ఝాన్సీ రాణిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# గీతం కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులకు కృత్రిమ మేధ-మెషిన్ లెర్నింగ్ పై అవగాహన..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

రెండు రోజుల అధ్యాపక వికాస కార్యశాల ఏర్పాటు అత్యాధునిక సాంకేతికతలపై శిక్షణ కృత్రిమ మేధ-మెషిన్ లెర్నింగ్ (ఏఐ-ఎంఎల్) వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు అన్నిరంగాలలో పాదుకొంటూ, తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన జాబితాలో చేరాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కోర్ ఇంజనీరింగ్ (ఏరోస్పేస్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్) అధ్యాపకులకు ఏఐ-ఎంఎల్ లను పరిచయం చేయడంతో పాటు, వాటిపై పూర్తి అవగాహన కల్పించే రెండు రోజుల అధ్యాపకు వికాస కార్యశాల గురువారం ప్రారంభమైంది. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి దీనిని అధికారికంగా ప్రారంభించి, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కొరిపల్లి శ్రీను

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో లైన్స్ క్లబ్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే తో స్వాగతం పలికిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ దళిత వాడలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయ్యాలని మెమోరాండం ఇచ్చి విజ్ఞప్తి చేసినారు మంత్రి స్పందించి ముఖ్యమంత్రి దృష్టికు తీసుకు వెళ్తానని తెలిపారు.కృతజ్ఞతలు తెలిసిన దళిత సంఘాల నాయకులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ బొమెర శ్రీను షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా దళితులను అధికారానికి దూరంగా విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో వివక్ష చూపిస్తూ అభివృద్ధికి మూసుకొని దళిత వాడలను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ దళితవాడల అభివృద్ధికి ఉపయోగపడేలా భవిష్యత్తు రోజుల్లో దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటం వలన అభివృద్ధి జరుగుతుందని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో కుక్క ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగంటి శ్రీనివాస్ రాచమల్ల నరసయ్య ఉండేటి దేవరాజ్ కండె రాములు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకే పోలీసులు

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మిర్యాలగూడ మే 29 అక్షిత ప్రతినిధి :**

ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమం కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గురువారం తెల్లవారుజామున పోలీసులు ఎస్పీ పవార్ పర్యవేక్షణలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్రాజు ఆధ్వర్యంలో 280 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రకాష్ నగర్ లో జల్లెడ పట్టారు. ఇందులో ఏడుగురు ఇన్స్పెక్టర్లు, 27 మంది ఎస్ఐలు, 246 మంది ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్స్, హోంగార్డులు తొలుత ప్రకాశ్ నగర్ ను అష్టదిగ్బంధనం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కాలనీవాసులు, అద్దెకు ఉంటున్న వ్యక్తుల వివరాలు ఆధార్ కార్డులను పరిశీలించారు. వాహనాల పత్రాలను క్షుణంగా తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని 98 మోటార్ సైకిళ్ళు,16 ఆటోరిక్షా లు, మూడు కార్లు, ఒక ట్రాక్టర్, 220 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు, వాహనాలను ఎస్పి పవార్ పరిశీలించి వివరాలు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. అసాంఘిక శక్తులకు, సైబర్ నేరాలకు, గంజాయి, మాదకద్రవ్యాలు, దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు చెప్పారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తమ వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను, పాత నేరస్తులను గుర్తించామని తెలిపారు. మొత్తం 50 మందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగిందని, వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని అన్నారు. కాలనీల్లో, నివాస ప్రాంతాల్లో అనుమానితులు ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్, నాగార్జునసాగర్, హాలియా ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పిఎస్ఐ ప్రసాద్, కె.శ్రీనునాయక్, ఎస్ఐ లు, డాగ్ స్క్వాడ్ ఉన్నారు.







# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం. గురువారం మన నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంచేర్యాల పార్టీ ఆఫీస్ చేర్యాలలో కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, అలాగే యూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. వివరాలు మర్రిముస్త్యాల పిన్నింటి పద్మకు 60000, మహమ్మద్ షాదుల్లా 60000,పోసానిపల్లి బురుగు భాగ్యమ్మ 32500, గురువన్న పేట కీసరి బుధవ్వ 57500, బ్రహ్మన్లపల్లి రమేష్ 60000,దుడుగ యాదగిరి 35000,ఏదుల మల్లయ్య 60000,కొమురవెల్లి ఎర్రోళ్ల ఎల్లవ్వ 55000, సార్ల అశోక్ 29000, పొట్లచెరువు పోచవ్వ 60000, అయినా పూర్ ఎర్రోళ్ల స్వామి 18500 చెక్కులు పంపిణీ చేశారు.

# జనగామ జిల్లా సీనియర్ నాయకులు ఎంపీ కిరణ్ కుమావుర్ రెడ్డికి శాలువా కప్పి స్వాగతం పలికారు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో నియోజకవర్గం... ముఖ్యమంత్రి సహాయ నిధి...చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడానికి విచ్చేసిన గౌరవ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి... శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి... మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సర్వల నర్సింగరావు, సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ సుంకర శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేష్, గుజ్జుల మధు, లింగాల వెంకటరెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, బచ్చన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

- పోలీసు తనిఖీలు ప్రజల రక్షణ కోసం.
- జరిమానాలు శిక్ష కాదు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం కోసమే.

కె.నరసింహ ఎస్పి




**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేస్తున్నాము అని జిల్లా ఎస్పి నరసింహ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు రహదారి భద్రత జాగ్రత్తలు పాటించాలని ముందస్తు జాగ్రత్తల వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుతారని అన్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించి వాహనాల నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నాము, ఈ జరిమానా అనేది మార్పు కోసమే అని ఎస్పీ తెలిపారు. ఒకరి తప్పు, నిర్లక్ష్యం వల్ల మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారు, కావున ప్రతిఒక్కరూ రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. గత ఐదు నెలల కాలంలో నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 1,25,000 వాహనాలపై జరిమానా విధించాము, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6500 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఓ భవనం పై నుంచి పడి కార్మికుడు మృతి..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్ ఘడ్ కి చెందిన బికెన్ (21) ప్రమాదవశాత్తు భవనం పైనుండి మూడవ అంతస్తు నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బికెన్ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సరైన జాగ్రత్త చర్యలు తీసుకోనందునే మియాపూర్ లో మదినాగూడలో కొనసాగుతున్న నిర్మాణం పట్ల యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకుంటాం: చందానగర్ డీసీ మోహన్ రెడ్డి..మియాపూర్ మదినాగుడలో అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సదరు నిర్మాణంపై స్పీకింగ్ ఆర్డర్స్ ఉన్నాయి. మరోసారి పరిశీలించి, అనుమతులు రద్దు చేసి, భవనాన్ని సీజ్ చేస్తామని, చందానగర్ డిసీ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు.

# వట్టిమర్తిలో ఎల్లమ్మ బోనాల సంబరాలు

- బోనమెత్తిన ప్రియదర్శిని మేడి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఎల్లమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ బోనాల సమర్పించి సంబరాలు చేసుకున్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా రీషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి గ్రామ ప్రజలతో కలిసి బోనమెత్తి గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ఆడపడుచులందరూ, ప్రజలు, కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించామని అన్నారు.

# పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి


వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ చోరీలను ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సీపీ సూచించారు




# చిత్రపరక బ్రిడ్జి వద్ద కారు ప్రమాదం

## యువకుడు దుర్మరణం



**అక్షిత న్యూస్, వేములపల్లి :**

వేములపల్లి మండలం శెట్టిపాలెం సమీపంలోని చిత్రపరక వాగు బ్రిడ్జి వద్దబుధవారం రాత్రి జరిగిన కారు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నామిరెడ్డి అరవింద్ రెడ్డి తన కారులో హైదరాబాద్ వెళుతుండగా మండల పరిధి లోని చిత్రపరక వాగు బ్రిడ్జి వద్ద మృతుడు ప్రయాణిస్తున్న కారు డివైడర్ ను ఢీ కొని అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నామిరెడ్డి అరవింద్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తక్షణమే స్పందించిన



వేములపల్లి ఎస్ ఐ వెంకటేశర్లు సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదంతో నార్కట్ పల్లి-అద్దంకి రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# మంగాపురం రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

**అక్షిత న్యూస్,వేములపల్లి:**

వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామం నుండి వయా మంగాపురం మీదగా మాడ్గులపల్లి మండలం సీత్యా తండ వరకు అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డుపనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మంగాపురంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లాల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ శాఖ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి జిల్లా యాదగిరి లు హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం సిపిఐ నిరంతరం ప్రజా సమస్యల పై పోరాటాలు చేసిందన్నారు.100 ఏళ్ల కాలంలో సిపిఐ ఎర్రజెండా ఎత్తి భూమిలేని ఎంతోమంది పేదలకు లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పంచిపేదలకు అండగా నిలబడిందన్నారు. సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా జూన్ 7న నిర్వహించనున్న వేములపల్లి సిపిఐ మండల మహాసభకు మండలంలోని కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి, గ్రామ శాఖ రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, నాయకులు మాతంగి సత్యం, మున్నయ్య, యాదయ్య, రంగయ్య, వెంకన్న, స్వామి ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి**

**-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు మార్ట్ యొక్క ఉద్దేశ్యం విక్రయించే ఉత్పత్తులు ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్‌అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు సీపీ ఎస్పీ డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు.అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డు వీరేశం అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ మాజీ వార్డ్ మెంబర్ బొడ్డు వీరేశం గుండెపోటుతో మరణించినందున, గురువారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల పట్టణానికి చేరుకుని పార్టీవా దేహం పై పూలమాలవేసి అంతక్రియలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఉన్న పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, ముస్త్యాల బాలు నర్సయ్య , మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లో లో లీడర్ మంగోల్ చంటి, మాజీ ఎంపీపీలు ఉల్లంపల్లి కరుణాకర్, మెడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, నాయకులు మంచాల కొండయ్య , పచ్చిమడ్ల సిద్ధరాములు గౌడ్, శివ గారి అంజయ్య, పంతులు నరసయ్య, గదరాజు చందు , జింకల పర్వతాలు , బిరెడ్డి ఇన్నారెడ్డి, పచ్చి మడ్ల మానస గౌడ్, ఉట్కూర్ అమర్ గౌడ్, కూరపాటి మధు, ఔషర్ల కిషోర్, భూమిగారి రాజేందర్, బంగారు గళ్ళ కిరణ్ పాల్గొన్నారు.

# పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాల

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తామని, జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు సూర్యాపేట నందు 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుకోదాడ నందు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 3 వ తేదీన మొదటి లాంగ్వేజ్ తెలుగు ,జూన్ 4 న రెండవ లాంగ్వేజ్ హిందీ ,జూన్ 5 న థర్డ్ లాంగ్వేజ్ఇంగ్లీష్, జూన్ 6 న గణితం, జూన్ 9 న ఫిజికల్ సైన్స్, జూన్ 10 న బయోలాజికల్ సైన్స్,జూన్ 11 న సోషల్ స్టడీస్, జూన్ 12 న %ూూజ% మెయిన్ లాంగ్వేజ్ -1 సంస్కృతం, అరబిక్ , జూన్ 13 న %ూూజ% మెయిన్ లాంగ్వేజ్ - 2సంస్కృతం, అరబిక్ నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. తాసిల్దార్లు పరీక్షలు జరిగే ప్రాంతాలలో బి యన్ యస్ యస్ సెక్షన్ 163 విధించాలని, పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసివేపించాలని సూచించారు.పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొరలకుండా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ లాంటి సంఘటనలకి అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలకి హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

# పశువుల అక్రమ రవాణకు "చెక్" పోస్టులు

## మాడ్గులపల్లి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

రానున్న బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలనీ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టిన తరువాత మాత్రమే పంపించాల న్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు, వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ, మునిసిపల్, అధికారులచే ధృవీకరించబడిన రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

# కురుమ సంఘ భవనానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, ఎంపీ

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో యాదవ్ సంఘ భవన ప్రారంభోత్సవం మరియు కురుమ సంఘం భవనానికి భూమి పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా గొల్ల కురుమల ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మొదట యాదవ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి, కురుమ సంఘం భవనానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మద్దూర్ మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష్ కృష్ణ, అందే నాని బాబు, చెట్కూరి కమలాకర్, భూమని బాలరాజు , మరియు బియ్య మహేష్, కురుమ సంఘం జిల్లా నాయకులు కంచరాములు, కురుమ సంఘం మండల నాయకులు శవల్ల రాజయ్య, అందే అశోక్, గ్రామ గొల్ల కురుమ సంఘం నాయకులు సందబోయిన వెంకటేష్, చిగుళ్ల కొమురయ్య, బీరయ్య, తరికంటి కొమురయ్య, కొలుపుల యాదగిరి, గౌండ్ల శ్రీనివాస్, బండారు కనకయ్య , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు, నాయకులు బరిగే వేణు, ఉడత బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

## తుది దశకు చేరిన ధాన్యం కొనుగోలు

## ఇప్పటి వరకు 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## 22,348 మంది రైతులకు 276 కోట్ల 32 లక్షల రూ.లు మద్దతు ధర రైతుల ఖాతాల్లో జమ

## 82 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో 2024-25 యాసంగి సీజన్ కు సంబంధించి గత సంవత్సరం యాసంగి కంటే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రైతుల నుండి సేకరణ చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్ లో తేదీ 28.5.2024 నాటికి 23,926.48 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 4625 మంది రైతులకు 52.71 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ యాసంగి 2024-25 లో 28.5.2025 తేదీ నాటికి జిల్లాలో ఏర్పాటు చేసిన 192 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు రైతుల నుండి రికార్డు స్థాయిలో 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 22,348 మంది రైతులకు 276 కోట్లు 32 లక్షలు చెల్లించడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఐ.కె.పి ద్వారా 109, పి. ఏ. సి.ఎస్ ద్వారా 82, మెప్మా ద్వారా 1 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డు. రకం 45,679 మెట్రిక్ టన్నులు,సన్న రకం 93,581 మెట్రిక్ టన్నుల ధాన్యం మొత్తం 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇందుకు గాను జిల్లాలో 68 మిల్లులకు టాగ్ చేసి 1,38,112 మెట్రిక్ టన్నుల ధాన్యం ధాన్యం రవాణా చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికే ధాన్యం కొనుగోలు తుది దశకు చేరుకున్నట్లు,జిల్లాలో 82 ధాన్యం కొనుగోలు జిల్లాలో 26792 మంది రైతుల నుండి 323.09 కోట్ల విలువ గల 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు,ఇందులో 311.45 కోట్ల విలువ గల 1,34,244 మెట్రిక్ టన్నుల ధాన్యం అన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ సిస్టం లో నమోదు చేసి 22,348 రైతులకు 1,19,103 మెట్రిక్ టన్నుల ధాన్యం కు సంబంధించి మద్దతు ధరగా 276.32 కోట్ల రూ.లు చెల్లించినట్లు వెల్లడించారు. సన్న బియ్యంకు మద్దతు ధర తో పాటు క్వింటాలుకు బోనస్ 500 రూ లు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యం విక్రయం చేసినట్లు తెలిపారు.సన్న రకం ధాన్యం సాగు కూడా గణనీయంగా పెరగడం గమనార్హం అన్నారు.సన్న రకం ధాన్యం కు 46.79 కోట్ల బోనస్ కు వెచ్చించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే %్తూమీ% లో ఎంట్రీ చేసి వేగంగా ధాన్యం చెల్లింపులు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 42,02,611 గన్ని లు పోజి షన్ చేయగా 34,81,525 గన్నిలు కొనుగోలు కేంద్రాలు వినియోగించి నట్లు తెలిపారు.జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో 1148 మెట్రిక్ టన్నులు ఉందని, ట్యాబు ఎంట్రీ కూడా 100% పూర్తి చేసి రైతుల ఖాతాలో పూర్తి డబ్బులు జమ చేయ నున్నట్లు తెలిపారు.జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు. తీసుకోవాలని సూచించారు.

# జైహింద్ సభకు తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ దళం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీనిఎండగట్టడం,భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం,సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ జై హింద్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు..జైహింద్ యాత్ర మరియు సభ కార్యక్రమానికి టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిల శ్రీధర్ బాబు , మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్.

